విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక




సంపుటి: 16 | సంచిక : 68 | బుధవారం 1. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ధర్మారం గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్నిపరిశీలించిన మంత్రి
- రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడి ఓటు నమోదు కావాల్సిన బాధ్యత అందరిపై ఉంది

## ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద ఏబీవీపీ ఆందోళన ఉద్రిక్తం

- ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్
- ఏబీవీపీ చేపట్టిన ఆందోళన ఉద్రిక్తం
- కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ఏబీవీపీ శ్రేణులు ప్రయత్నం

## జూలై 2న తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ

- తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి (కేబినెట్) అత్యవసర సమావేశం ఫిక్స్
- గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈ కీలక భేటీ
- అన్ని శాఖలు అజెండా రూపకల్పనపై కసరత్తు ముమ్మరం
- అధికారులందరూ హెడ్ క్వార్టర్స్ లోనే ఉండాలి..




- మొదటిరోజు 41.37 లక్షల మంది రైతుల ఖాతాలోకి రూ.2482.02 కోట్లు జమ
- ఒక ఎకరం వరకు భూమి కలిగిన 14.65 లక్షల మంది రైతుల కోసం రూ.878.94 కోట్లు,
- రెండు ఎకరాల వరకు భూమి కలిగిన 26.72లక్షల మంది రైతుల కోసం రూ.1,603.08 కోట్లు విడుదల
- ఈ సీజన్‌లో 73.32 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు దశలవారీగా పంపిణీ

హైదరాబాద్ తెలంగాణ వాణి)
రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్‌సీజన్‌లో రైతులకు అందించే రైతుభరోసా ఆర్థికసాయం మంగళవారం శిల్పాకళా వేదికగా సీఎం రేవంత్?రెడ్డి విడుదల చేశారు. మొదటిరోజు 41.37 లక్షల మంది రైతుల ఖాతాలోకి రూ.2482.02 కోట్లు జమ కానున్నాయి. ఒక ఎకరం వరకు భూమి కలిగిన 14.65 లక్షల మంది రైతుల కోసం రూ.878.94 కోట్లు, రెండు ఎకరాల వరకు భూమి కలిగిన 26.72లక్షల మంది రైతుల కోసం రూ.1,603.08 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సీజన్?లో 73.32 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు దశలవారీగా పంపిణీ చేయనున్నట్టు వ్యవసాయశాఖ తెలిపింది



## తెలంగాణ సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన సంజయ్ జాజు

- ముగిసిన ప్రస్తుత ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- ఆయన స్థానంలో సంజయ్ జాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన పలు కీలక పోస్టుల్లో బాధ్యతలు
- 2014 నుంచి సంజయ్ జాజు కేంద్ర సర్వీసుల్లో కొనగుతున్న జాజు

## తెలంగాణ ఉద్యమంపై మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదు

- మాజీ మంత్రి హరీశ్ రావు
- "నువ్వు ఎన్నడూ 'జై తెలంగాణ' అనలేదు..
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు
- అభిమానాన్ని చూస్తుంటే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీదే విజయం



- మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మళ్లీ అధికారంలోకి వస్తారు

## వికసిత్ భారత్ సాధనలో యువత ముందుండాలి

- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- ఏపీలోని విశాఖపట్నంలో కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ ప్రథమ స్నాతకోత్సవం
- 373 మంది డిగ్రీ, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను ప్రదానం
- మన దేశానికి మూలస్తంభాల లాంటి గిరిజన సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది



## ఢిల్లీ దర్బార్‌కు తెలంగాణను ఏటీఎంగా మార్చారు

- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- ఎంక్లేవ్‌లో బీజేపీ కార్యవర్గ సమావేశం
- "మోదీ నేతృత్వంలో మా వెంట నడిచేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
- బీజేపీ గెలిపించిన రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం.
- పశ్చిమబెంగాల్‌లో కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచాం
- తెలంగాణలో సర్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు.
- తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది.. కానీ, ఒక్కటికూడా పూర్తి చేయలేదు.



## ఇది 'ఆపరేషన్ టైగర్' కాదు.. 'ఆపరేషన్ దేవేంద్ర'

- ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య ఠాక్రే
- మహా రాజకీయాల్లో ఫిరాయింపుల పర్వం
- అన్ని పదవులు పొందిన ఆయన స్వప్రయోజనాల కోసమే పార్టీని వీడుతున్నారు
- ప్రస్తుతం అధికారంలో ఉన్న వాళ్లు అన్ని వ్యవస్థలపై దాడి చేస్తున్నారు
- ఇప్పుడు వాళ్ల పక్కన కూర్చుంటున్నారు



## కాంగ్రెస్ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారు

- రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట కాంగ్రెస్ నేతలు నాటకాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగసభా?
- "కాంగ్రెస్ ప్రభుత్వ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారు.
- ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ
- ఇప్పటికే రూ.50 వేల కోట్లతో చేయాల్సిన రూ.2లక్షల రుణమాఫీ
- రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక అల్లాడుతున్నారు.
- అన్నదాతల కష్టాల నుంచి దృష్టి మళ్లించేందుకు చేపట్టే చర్యలు ఏమాత్రం పనిచేయవు.
- కేసీఆర్ ఠంచనుగా 11 సార్లు రూ.73 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశారు.



## తెలంగాణ ఏపీలో రెండు చోట్ల ఉన్న డూప్లికేషన్ ఓట్ల సంగతేంటి.?

- తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత
- ఇతర దేశాల వాళ్లకు మన దేశంలో ఓట్లు ఉండొద్దనడం మంచిదేనా.?
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మన దేశంలో ఇతర దేశస్తులకు ఓట్లు ఉండవద్దని చెబుతున్నారు
- వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓట్ అనే విధానం ఉండాలి



## తపస్ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర పదవికి రాజీనామా చేసిన ఉపాధ్యాయుడు రొట్టె శ్రీనివాస్

**జగిత్యాల/బుగ్గారం, జూన్ 30 (తెలంగాణ వాణి విలేకరి)**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రొట్టె శ్రీనివాస్ తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) రాష్ట్ర కార్యవర్గ సభ్య పదవితో పాటు సంఘ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేసినట్లు మంగళవారం మీడియాకు తెలిపారు. తన రాజీనామా పత్రాలను తపస్ తెలంగాణ రాష్ట్ర శాఖకు సమర్పించినట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని పేర్కొన్నారు. ఇన్నాళ్లుగా తనకు సంఘ బాధ్యతలను అప్పగించి, వాటిని నిర్వహించేందుకు సహకరించిన తపస్ తెలంగాణ రాష్ట్ర శాఖ కమిటీ సభ్యులకు, అలాగే తపస్ కుటుంబ సభ్యులందరికీ రొట్టె శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాగా, రొట్టె శ్రీనివాస్ బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారు.

## చిన్నారుల భవిష్యత్తుకు ఆర్థిక సాయం

### విద్యార్థులను అభినందించిన టీచర్లు, గ్రామ ప్రజలు



**భువనగిరి జూన్: 30(తెలంగాణ వాణి విలేకరి)**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012--13 వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మానవత్వంతో తల్లి లేని చిన్నారులకు ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెంకు చెందిన గంగాదేవి జ్యోతి ఇటీవల మృతి చెందారు. ఆమెకు కుమార్తె నందిత, కుమారుడు ఉన్నారు. తల్లి మరణంతో చిన్నారులు అనాథలైనారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బస్వాపురం గ్రామంలో 2012,13 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు నందిత పేరుమీద పోస్టాఫీస్ లో కిసాన్ వికాస్ పత్రం (కే వీ పీ) కింద రూ.70 వేల రూపాయల స్థిర పెట్టుబడి (ఎఫ్ డీ) చేశారు. ఈ ఆర్థిక సాయం ద్వారా భవిష్యత్తులో నందిత ఉన్నత చదువులకు ఉపయోగపడుతుందని విద్యార్థులు అన్నారు. ఈ సందర్భంగా 2012,13 పదవ తరగతి చదివిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, బాలల హక్కుల సంఘం నాయకులు అభినందించారు.

## బీజేపీ ఎండోమెంట్ జాయింట్ కన్వీనర్‌గా బచ్చు శివకుమార్ నియామకం



**జమ్మికుంట, జూన్ 30, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**

బీజేపీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా ఇటీవల నియమితులైన జమ్మికుంటకు చెందిన సీనియర్ నాయకుడు బచ్చు శివకుమార్ (శివన్న)ను స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు శివకుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయాల పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారం, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆకుల రాజేందర్, టంగుటూరి రాజ్‌కుమార్, సంపెల్లి సంపత్‌రావు, పొనగంటి రవికుమార్ (పీజేఆర్), యాంసాని సమ్మయ్య, సిరియాల విజయ్‌కుమార్, శ్రీనివాస్, మల్లికార్జున్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీణవంక మండల లబ్ధిదారులకు రూ.6.45 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**వీణవంక, జూన్ 30, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

వీణవంక మండలానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు మంగళవారం పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో వీణవంక మండలంలోని 12 గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.6,45,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రణవ్ బాబు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు అవసరమైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, కూర్మిండ్ల తిరుపతయ్య, నల్ల కొండల్ రెడ్డి, మసాడి చొక్కారావు, అలె మధుసూదన్, ఎల్కపల్లి లక్ష్మణ్, రాచపల్లి సంపత్, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, సునీల్, మాజీ సర్పంచులు మేకల ఎల్లారెడ్డి, మ్యాక వీరయ్య, చిన్నాల ఐలయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి : కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రణవ్ బాబు

**జమ్మికుంట, జూన్ 30,(తెలంగాణ వాణి ప్రతినిధి ) :**

ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించేలా ఓటరు సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను వేగవంతం చేయాలని కరీంనగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని 4, 5, 19, 27, 28, 30 వార్డుల్లో బూత్ కోఆర్డినేటర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లతో కలిసి సర్ కార్యక్రమం అమలు తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ అధికారులతో మాట్లాడి ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని బిఎల్ఏలకు సూచించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి పది బూత్‌లకు ఒక కోఆర్డినేటర్ చొప్పున జమ్మికుంట పట్టణానికి నలుగురు కోఆర్డినేటర్లను నియమించామని, వారు ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. బిఎల్ఓలు ఇంటింటికీ వచ్చినప్పుడు బూత్ ఏజెంట్లు తప్పనిసరిగా పాల్గొని ఓటర్లకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించిన వారు, "ఇక్కడున్న ఎమ్మెల్యే కాంట్రవర్సీలకు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విమర్శించే ముందు గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు తాము చేసిన పనులపై ఆత్మపరిశీలన చేసుకోవాలని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును అవినీతి కేంద్రంగా మార్చి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ పేదల ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్లు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘన వీడ్కోలు

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూన్ 30 (తెలంగాణ వాణి విలేకరి)**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో 14 మంది పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది పోలీస్ శాఖకు సుదీర్ఘకాలం సేవలందించి ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. కుటుంబ సభ్యుల సహకారం కూడా అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సందర్భాల్లో తమ అనుభవాలను పోలీస్ శాఖతో పంచుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన సిబ్బందిని సత్కరించి జ్ఞాపికలు, పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.






## జూలై 19న గుర్రంపోడులో జరిగే ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

### నూనె వెంకటేశ్వర్లు

**డిండి, జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

దిండి మండలంలో ఏఐటీయూసీ మండల కార్యవర్గ సభ్యుల సమావేశం భూసిపాక లింగమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జూలై 19న గుర్రంపోడులో నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను బలహీనపరుస్తోందని ఆయన విమర్శించారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలకు దూరంగా ఉండి శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూసిపాక లింగమయ్య, ఎలిమినేటి దేవయ్య, రామావత్ జవహర్‌లాల్, భూసిపాక సాయిలు, తిరుపతయ్య, బల్మూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు ఎక్స్ కేటగిరి భద్రత పునరుద్ధరించాలి: అభిమానుల డిమాండ్



**నల్గొండ, జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు ఎక్స్ కేటగిరి భద్రతను పునరుద్ధరించాలని ఆయన అభిమానులు డిమాండ్ చేశారు. యల్‌బీనగర్ కేంద్రంలో అందోజు శంకరాచారి, పూదరి సైదులు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించారని, భద్రత తొలగించడం ఆక్షేపణీయమని పేర్కొన్నారు. ఆయనకు ముప్పు ఉన్న నేపథ్యంలో ఎక్స్ కేటగిరి భద్రతను వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆర్ఎస్పీ అభిమానులు యల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్రా నిర్మల, పద్మా యాదవ్, నాగేంద్రబాబు, గడ్డం నరేష్, ముత్యాలు సల్మాన్, మధు కరిసే తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి.. ఎంఈఓ జింక మల్లేష్

### నేటి పిల్లలే రేపటి మేధావులు సీడీపీఓ అలేఖ్య పటేల్

**పెద్దపల్లి, జూన్ 30(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో, మాదిరెడ్డి ఇందుమతి భాస్కర్‌రావు చారిటబుల్ ట్రస్ట్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మాదిరెడ్డి భాస్కర్‌రావు వర్ధంతి సందర్భంగా రామగుండంలోని తబితా ఆశ్రమంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ జింక మల్లేష్, సీడీపీఓ అలేఖ్య పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జింక మల్లేష్ మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే తమ లక్ష్యాలను చేరుకోగలరు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడతాయి" అని అన్నారు. సీడీపీఓ అలేఖ్య పటేల్ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ మాట్లాడుతూ, సమాజ సేవే తమ సంస్థ లక్ష్యమని, మాదిరెడ్డి ఇందుమతి భాస్కర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. శిబిరంలో పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు అవసరమైన మందులు, ఎనర్జీ డ్రింక్స్ అందించినట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ, నిరుపేదలు, అనాథలకు తమ ఆసుపత్రి యాజమాన్యం నిరంతరం ఉచిత వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, కంటి సమస్యలు, ఈసీజీ పరీక్షలు తదితర సేవలను ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేస్తామని చెప్పారు మాదిరెడ్డి ఇందుమతి భాస్కర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ కుటుంబ సభ్యులు శేషు, నాగేశ్వర్‌రావు, నాగరాజు, లీలా, వంశీ, కావ్యలతో పాటు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి హెడ్ గుర్రం కిరణ్, హెల్త్ క్యాంప్ అసోసియేట్ కె. రఘు, డాక్టర్ ప్రవీణ్, ఆసుపత్రి సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు డీసీపీఓ జితేందర్, కనుకరాజ్, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ శివకీర్తి, స్వప్న, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులు వై. లెనిన్, శ్రీనివాస్, గౌస్, తబితా ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్, విమల తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, జూన్ 30, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

బీరం గూడ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో సోమవారం సాయంత్రం ఒక అపార్ట్మెంట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాన్ని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రతి అపార్ట్మెంట్ విధిగా అగ్ని ప్రమాద నిరోధక పరికరాలు సమకూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీకాంత్, దుర్గా, పాల్గొన్నారు.

## జిల్లా పరిశ్రమల అధికారిని ఘనంగా సత్కరించిన మెదక్ జిల్లా కలెక్టర్

### నిజాయితీ సేవలకు గుర్తింపుగా రాయల ప్రకాశ్‌రావుకు ఘన సన్మానం

**మెదక్, జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం జిల్లా పరిశ్రమల అధికారిగా పదవీ విరమణ పొందిన రాయల ప్రకాశ్‌రావు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయనను ఘనంగా సత్కరించారు. సుమారు 30 సంవత్సరాల సుదీర్ఘ ప్రభుత్వ సేవ అనంతరం పదవీ విరమణ పొందుతున్న రాయల ప్రకాశ్‌రావును అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్‌డీఓ పీడీ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీపీఓ యాదయ్య తదితర జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవీ విరమణ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని, ఉద్యోగి సుదీర్ఘ సేవలు, అనుభవాన్ని గుర్తించి గౌరవించే సందర్భమని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలో జిల్లా పరిశ్రమల అధికారిగా రాయల ప్రకాశ్‌రావు నిష్కళంక సేవలు, కర్తవ్యనిష్ఠ, మానవీయ విలువలతో పనిచేసి పరిశ్రమల శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. ఉద్యోగ జీవితం ముగిసినా వారి అనుభవం, సేవాభావం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం బంధువులు, స్నేహితులు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు పూల బొకేలు, శాలువాలతో రాయల ప్రకాశ్‌రావును ఘనంగా సత్కరించారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**యాదగిరిగుట్ట, జూన్:30(తెలంగాణ వాణి విలేకరి)**

చదువే భవిష్యత్తుకు బాట అని భావిస్తూ సాదువెల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు. యాదగిరిగుట్ట మండలం సాదువెల్లిలో యువజన కాంగ్రెస్ నాయకుడు మీస హరిబాబు సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకె ప్రసాద్ చిన్నారులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభ్యాసానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండురంగం, వార్డు సభ్యుడు బాలరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవికుమార్, కొంగరి బాలకృష్ణ, జ్ఞానేశ్వర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో అడిషనల్ డిఆర్‌డిఓ

**నాగిరెడ్డిపేట మండలం జూన్ 30:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలంలోని అక్కంపల్లి గ్రామంలో మంగళవారం రోజున మన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు . అక్కంపల్లి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అడిషనల్ డిఆర్డిఓ అన్ని రకముల మొక్కలను క్షుణ్ణంగా పరీక్షించారు . హరితవనాల మొక్కలను పరిశీలించారు . మొక్కలు నాటడానికి తవ్వించిన గుంతలను , తవ్వించడానికి ఉన్న గుంతలను త్వరగా పూర్తిచేసి , వర్షాలు పడిన వెంటనే మొక్కలు నటించాలని ఆదేశించారు .



## మహిళా సభను ఏర్పాటు చేసిన గోపాల్పేట సర్పంచ్



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 30:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలో గోపాలపేట గ్రామంలో మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మహిళల గ్రామసభను ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందుకనే పథకాల గురించి మహిళలకు తెలియజేశారు . మహిళలకు ప్రత్యేక పథకాలపై అవగాహన కల్పించారు . అలాగే గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై చర్చించడం జరిగింది. అనంతరం ఎంపీడీవో గంగాధర్ ను హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలుపి శాలు వాతో గోపాల్పేట గ్రామం పాలకవర్గం సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్ , గ్రామ పాలకవర్గం , డ్వాక్రా మహిళలు , గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు .

## బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థులు

**రాయికల్: జూన్ 30(తెలంగాణ వాణి):**



రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు తాలూకా శ్రీరామ్,గుమ్మడి అక్షర ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కృషి,పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఈ విద్యార్థులు నిరూపించారని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్,మల్లేశం,నాగరాజు,పద్మజ, తిరుమల గంగాధర్ శివానందం యాస్మిన్ ఫాతిమా శ్రీకాంత్ అభినందించి,వారి ఉన్నత విద్యాభ్యాసంలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల ఈ విజయం పాఠశాలలో ఆనందోత్సాహాలను నింపగా,తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటర్లను కలిసే అవకాశం

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్, జూన్ 30 (తెలంగాణ వాణి):**
రాయికల్ మండల కేంద్రంలోని వీఎస్ గార్డెన్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్లను నేరుగా కలుసుకుని వారితో అనుబంధాన్ని పెంపొందించుకునేందుకు మంచి అవకాశమని అన్నారు. బీఎల్వోలతో పాటు పార్టీ కార్యకర్తలు కూడా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవాలని సూచించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు రైతులకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ జూలై 25 వరకు కొనసాగుతుందని, ప్రాథమిక జాబితా విడుదలైన తర్వాత ఓటు వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా అప్పీల్ చేసుకునే అవ కాశం ఉంటుందని తెలిపారు. పాత, కొత్త అనే భేదం లేకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటక్కం రవి, వైస్ చైర్పర్సన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్యాయ బదిలీలను వెంటనే రద్దు చేయాలి --

### డీజీపీకి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి

**హుజురాబాద్, జూన్ 30, ( తెలంగాణ వాణి ప్రతినిధి ) :**



హుజూరాబాద్, జూన్ 30 : రాష్ట్రంలో ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు సేవలందిస్తున్న హోంగార్డులను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ డీజీపీ వెంటనే జోక్యం చేసుకుని హోంగార్డుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 16 వేల మంది, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 1,100 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. స్వల్ప వేతనంతో కుటుంబాలను పోషిస్తున్న హోంగార్డులను వందల కిలోమీటర్ల దూరాలకు బదిలీ చేయడం వల్ల వారు తీవ్ర ఆర్థిక, కుటుంబ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హుజూరాబాద్, వేములవాడ, మంథని, సిరిసిల్ల తదితర ప్రాంతాల మధ్య హోంగార్డులను తరచూ బదిలీ చేయడం వల్ల వారి జీవనం భారంగా మారిందన్నారు. నెలకు సుమారు రూ.30 వేల వేతనం పొందే హోంగార్డులు ప్రతిరోజూ దూరప్రాంతాలకు ప్రయాణించడం సాధ్యంకాదని పేర్కొన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి ఈ బదిలీలను వెంటనే పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో హోంగార్డుల నుంచి అక్రమ వసూళ్లు జరిగినట్లు అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం కొంతమంది హోంగార్డులను ప్రతిపక్ష నాయకులను కలిశారనే పేరుతో బెదిరించడం, వారి వివరాలు సేకరించాలని ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని విమర్శించారు. హోంగార్డులను వీలైనంత వరకు వారి సొంత జిల్లాల్లో లేదా కొత్త జిల్లా పరిధిలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, అన్యాయ బదిలీలను వెంటనే రద్దు చేసి హోంగార్డులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డీజీపీని కోరారు.

# గురుకుల పాఠశాలలపై పెరుగుతున్న నమ్మకం

- తల్లిదండ్రుల నమ్మకాన్ని ఉపాధ్యాయులు నిలబెట్టాలి
- మల్లాపూర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి అడ్లూరి





**ధర్మారం, జూన్ 30 (తెలంగాణ వాణి):**
గురుకుల పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో రోజురోజుకు విశ్వాసం పెరుగుతోందని, ఆ నమ్మకాన్ని ఉపాధ్యాయులు నిలబెట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్లను పరిశీలించిన మంత్రి, పాఠశాలకు సరఫరా చేసిన బియ్యంలో నూకల శాతం అధికంగా ఉండటాన్ని గమనించారు. దీంతో ఆ బియ్యాన్ని వెనక్కి తీసుకుని నాణ్యమైన సూపర్ ఫైన్ బియ్యాన్ని సరఫరా చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాల లోపాలను పరిశీలించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్షను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో సుమారు 27 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ రంగంలో అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యార్థులకు యూనిఫాంలతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో మైనర్ రిపేర్ల కోసం రూ.69 కోట్లు కేటాయించినట్లు వెల్లడించిన మంత్రి, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గురుకులాల్లోని విద్యార్థులను సొంత పిల్లల మాదిరిగా చూసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లనాయక్, మల్లాపూర్ మాజీ సర్పంచ్ గంధం మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ రామడుగు గంగారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గంధం మహిపాల్, ఇన్చార్జి ప్రిన్సిపల్ అరుణ, వైస్ ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి, మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుంచు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన తరగతి గదుల ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిలుగా హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**రాజన్న సిరిసిల్ల,జూన్ 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన తరగతి గదులను ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ప్రారంభించారు.ఇటీవలే జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే అభినందించారు.అలాగే ఉద్యోగ విరమణ పొందుతున్న డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయుడిని సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ విద్యాలయంలో అదనపు తరగతి గదులు పూర్తి చేయించామని తెలిపారు.ఈ విద్యాలయంలో బోధన, వసతులపై నమ్మకంతో తల్లిదండ్రులు పిల్లలను అడ్మిషన్ చేస్తున్నారని వివరించారు.400 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.పదో తరగతిలో ఈ పాఠశాల నుంచి చాలా మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని వెల్లడించారు.ప్రతి విద్యార్థి తమ నేపథ్యం ఏదైనా తాము ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే తాము అనుకున్న లక్ష్యం చేరుకుంటారని పేర్కొన్నారు. వివిధ ఉద్యోగాలు, స్వయం ఉపాధి, ఇతర రంగాల్లో స్థిరపడిన తర్వాత విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని సూచించారు.విద్యార్థి దశలో మొక్కలు నాటాలని, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని, నీటి వృథాను అరికట్టాలని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

**పాఠశాల అభివృద్ధిపై సీఎం దృష్టికి తీసుకెళ్తా :**
పాఠశాల పూర్వ విద్యార్థి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఈ పాఠశాల ఎంతో మందికి ధైర్యం ఇచ్చిందని, ఇక్కడ సీటు రావడం చాలా కష్టంగా ఉండేదని గుర్తు చేశారు.తల్లితండ్రులకు కూడా ఈ పాఠశాలపై నమ్మకం ఉందని తెలిపారు. అప్పుడు తమకు ఎంతో మంది ఉపాధ్యాయుల మార్గదర్శనం, సూచనలతో ఇప్పుడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని పేర్కొన్నారు.ఈ పాఠశాలలో చదివిన వారు వివిధ దేశాలలో, ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వివరించారు. విద్యార్థులందరూ ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఆయన కృషి చేస్తున్నారని,విద్యాశాఖను తన వద్ద పెట్టుకొని దేశంలో మోడల్ గా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు.బొప్పాపూర్ స్కూల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధికి రూ. లక్ష విరాళం ప్రకటించారు. పాఠశాల అభివృద్ధిపై పూర్వ విద్యార్థిగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## గీతం విద్యార్థిని నివేదితకు గాంధీ ఫెలోషిప్

**పటాన్ చెరు, జూన్ 30, (తెలంగాణ వాణి రిపోర్టర్):**



ప్రతిష్టాత్మక గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రామ్ నకు, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఎం.ఏ. ఎకనామిక్స్ విద్యార్థిని ఆర్. నివేదిత ఎంపికైంది. ఈ విషయాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ వర్గాలు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించాయి. న్యూఢిల్లీలోని పిరమల్ ఫౌండేషన్ అందించే, జాతీయంగా గుర్తింపు పొందిన నాయకత్వ కార్యక్రమం ఇదని, సామాజిక పరివర్తనకు కట్టుబడి ఉన్న యువతలో మార్పును ప్రోత్సహిస్తుందని వివరించారు. గాంధీ ఫెలోషిప్ అనేది 23 నెలల పాటు సాగే ఒక పరివర్తనాత్మక నాయకత్వ ప్రయాణమన్నారు. ఇది యువ నాయకులను క్షేత్రస్థాయిలో పనిచేసేలా శక్తివంతం చేయడానికి, భారతదేశం అంతటా ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయడానికి దోహదపడేలా రూపొందించినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమం నాయకత్వ అభివృద్ధి, వ్యక్తి గత ఎదుగుదల, సామాజిక ప్రభావాన్ని ఏకీకృతం చేసే ఒక ప్రత్యేక వేదికను అందిస్తుందన్నారు. ఇది ఫెలోలు సమాజానికి సేవ చేస్తూ, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరిస్తూ, లోతైన ఆత్మపరిశీలన పొందేందుకు వీలు కల్పి స్తుందని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ఫెలోషిప్ నకు నివేదిత ఎంపిక కావడం, సామాజిక మార్పు, సమాజ భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన నాయకత్వం పట్ల ఆమెకున్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఆమె సాధించిన ఈ విజయం, గీతంలో పెంపొందించిన సానుభూతి, సేవ, శ్రేష్ఠత వంటి విలువలకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ అద్భుతమైన విజయం సాధించినందుకు విశ్వవిద్యాలయ నాయకత్వం నివేదిత ను అభినందించడ మే గాక, ఆమె ఈ ఫెలోషిప్ ద్వారా అర్థవంతమైన సేవలు అందిస్తూ, సమర్థవంతమైన నాయకురాలిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తపరిచినట్టు తెలియజేశారు. అభ్యాసం, నాయకత్వం, సమాజ సేవతో కూడిన ఈ స్ఫూర్తిదాయకమైన ప్రయాణంలో నివేదిత మరిన్ని విజయాలు సాధించాలని గీతం నాయకత్వం ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్ ప్రారంభించిన అరెకపూడి గాంధీ

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూన్ 30 (తెలంగాణ వాణి విలేకరి):**
మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్పేట్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్ను పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మియాపూర్ ప్రాంతంలో వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని, కొత్త సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ, వినియోగదారులకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ సాధారణ సమావేశం

- 41 అజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం
- పార్టీలకు అతీతంగా వేములవాడ పట్టణ అభివృద్ధి
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు




**వేములవాడ,జూన్ 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన 41 అజెండా అంశాలను సభ ముందు ఉంచగా, సుదీర్ఘ చర్చ అనంతరం వాటన్నింటినీ ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశం ముగిసిన అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా వేములవాడ పట్టణ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారం, మార్గదర్శకత్వంలో నిధులు కేటాయించుకుంటూ వేములవాడను అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున పట్టణ ప్రజలందరూ ఆరోగ్య విషయాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షాల వల్ల పట్టణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యంగా పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి వార్డులో డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు మున్సిపల్ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేయాలని స్పష్టం చేశారు. అలాగే రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా పట్టణంలోని అన్ని వీధి దీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఎక్కడా చీకటి లేకుండా చూడాలని విద్యుత్ విభాగం అధికారులను ఆదేశించారు.శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అండదండలతో వేములవాడ పట్టణ ప్రగతికి, ప్రజల మౌలిక వసతుల కల్పనకు తమ కౌన్సిల్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## రాత్రి కురిసిన వర్షానికి కూలిపోయిన ఇల్లు

### కుటుంబాన్ని పరామర్శించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్



**జగిత్యాల /బుగ్గారం: 30 జూన్ (తెలంగాణ వాణి విలేకరి )**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో నిన్న రాత్రి కురిసిన వర్షానికి కట్కూరి సురేఖ శ్రీనివాస్ ఇల్లు కూలిపోవడంతో ప్రజల మేలుకోరే ప్రజా నాయకుడు మండల కాంగ్రెస్ నాయకులు నగునూరి నర్స గౌడ్ అట్టి విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, వార్డు సభ్యులు పొన్నం రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శివాంజనేయ ఆలయంలో ఎమ్మెల్యేకు సత్కారం

**జగిత్యాల: జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జగిత్యాల పట్టణంలోని శ్రీ శివాంజనేయ స్వామి ఆలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్‌ను, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులను ఆలయ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగుల హక్కుల చట్టం బోర్డు ఏర్పాటు



**హైదరాబాద్/కొండాపూర్, జూన్ 30 (తెలంగాణ వాణి విలేకరి):**

శేరిలింగంపల్లి పరిధిలోని కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దివ్యాంగుల హక్కుల చట్టం--2016కు సంబంధించిన అవగాహన బోర్డును ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రకృష్ణ సహకారంతో శేరిలింగంపల్లి దివ్యాంగుల సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల హక్కుల చట్టానికి సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు అధికారులకు దివ్యాంగుల హక్కులపై అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నరసింహాచారి, సదరం యూడీఐడీ డీఈఓ బి. నరసింహులు, దివ్యాంగుల నాయకులు సీహెచ్ శివ, విజయ్‌కుమార్, వెంకటేష్, ఆరిఫ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రతీకలుగా పల్లెలు

### భానూరు, క్యాసారం గ్రామాలలో 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు , జూన్ 30, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దుతున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం గ్రామాల్లో 30 లక్షల రూపాయల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి. సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సర్పంచులు శాంతయ్య, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్, గోపాల్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్యాలలో విస్తృత కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహణ

### 20 ద్విచక్ర వాహనాలకు జరిమానా



**చిట్యాల, జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున చిట్యాల మండల కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలో విస్తృత కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ పోచంపల్లి సతీష్, ఎస్ఐ-2 రజన్‌కుమార్‌తో పాటు 18 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలోని ఇళ్లు, వీధులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న 20 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని సంబంధిత యజమానులకు జరిమానాలు విధించారు. అనంతరం కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, సీసీ కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని సూచిస్తూ, కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, పోలీసు సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పారిశుద్ధ్యం, సురక్షిత తాగునీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలి

### కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేశ్

**జగిత్యాల: జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జగిత్యాల పట్టణంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమలు, ఈగల నివారణ చర్యలు చేపట్టడంతో పాటు అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేశ్ మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. వర్షాల కారణంగా నిల్వ నీరు పెరగడం వల్ల జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో దోమల నివారణ, మురికి కాలువల శుభ్రత, సిల్ట్ తొలగింపు వంటి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బ్లీచింగ్ పౌడర్, ఇతర



రసాయనాల కొనుగోలు, దోమల నివారణ చర్యల కోసం రూ.25 లక్షల నిధులు కేటాయించారని గుర్తుచేస్తూ, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఖర్చు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మున్సిపల్ పారిశుద్ధ్య విభాగంలో పనిచేసే కార్మికుల భద్రత కోసం ఆప్రాన్లు, బూట్లు తదితర రక్షణ సామగ్రి కొనుగోలుకు రూ.9 లక్షల బడ్జెట్ కేటాయించారని, ఆ నిధులను కూడా నాణ్యమైన సామగ్రి అందించేందుకు వినియోగించాలని కోరారు. వర్షాకాలంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మురికి నీరు రోడ్లపై, గుంతల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్ల పక్కన ఉన్న టిఫిన్ సెంటర్లు, హోటళ్ల వద్ద చెత్త పేరుకుపోకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని, ఇళ్లలో లేదా పరిసర ప్రాంతాల్లో కొబ్బరి చిప్పలు, గుంతలు, ఇతర వస్తువుల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ నీటిలో డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. అలాగే వర్షాకాలంలో ఎక్కడైనా మంచినీటి పైపులు పగిలినట్లయితే వాటి ద్వారా మురికి నీరు సరఫరా కాకుండా వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలని మున్సిపల్ అధికారులను కోరారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

**వేములవాడ, జూన్ 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి (డీఎంహెచ్‌వో) డాక్టర్ అంజలీనా ఆల్ఫ్రెడ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మూడో రోజు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల పనితీరును ఆమె పరిశీలించారు. ఆదివారం, సోమవారం రోజుల్లో పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి వంద శాతం



పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న 'డ్రై డే' కార్యక్రమాలను పరిశీలించిన డీఎంహెచ్‌వో, వర్షాకాలం నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా, దోమల వ్యాప్తిని నివారించే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుని మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా ఇమ్యునైజేషన్ వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్, వీసీసీఎం నవీన తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష పోరాటానికి తొలి విజయం: మౌంట్ లిటెరా జీ స్కూల్ సీజ్

**చౌటుప్పల్, జూన్ 30 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**

చౌటుప్పల్‌లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్వహిస్తున్న మౌంట్ లిటెరా జీ స్కూల్‌ను మండల విద్యాధికారి గురువారావు సీజ్ చేయడం అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల పోరాటానికి తొలి విజయమని నాయకులు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, నిబంధనల ఉల్లంఘనలు, అనుమతులు లేకుండా తరగతుల నిర్వహణపై ఇటీవల అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాలు ఉద్యమం చేపట్టాయి. మంగళవారం స్కూల్ ఎదుట నిర్వహించిన ధర్నా అనంతరం అధికారులు తనిఖీలు చేపట్టి పలు ఉల్లంఘనలు గుర్తించి పాఠశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యను వ్యాపారంగా మార్చిన యాజమాన్యాలకు ఇది గట్టి హెచ్చరిక అని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని ఇతర ప్రైవేట్ పాఠశాలలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షల, విద్యార్థి సంఘాల నాయకులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, దిండు భాస్కర్, నలపరాజు రమేష్, పల్లె మధు, కొండూరు వెంకన్న, బండి గారి శ్రీధర్ గౌడ్, పబ్బు వంశీ, తిగుళ్ల శీను, ఒంటెద్దు లింగస్వామి, ఖయ్యూం, రాఘవ,అన్న బోయిన సూర్య, పందుల శరత్, గట్టు





పవన్, సన్నీ, సాయి కిరణ్, కొప్పు రామకృష్ణ, నవీన్, భాను, శివ, శైలేందర్, ప్రవీణ్, నవీన్, మనోజ్, ప్రవీణ్, సుకుమార్ రెడ్డి, సాయి, శివ, రాకేష్, ఇర్ఫాన్, ప్రమోద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాకుసుమం గుర్రం దేవదాస్‌కి ఘన వీడ్కోలు

### 37 ఏళ్ల నిరుపమాన సేవలకు ముగింపు

**టేకులపల్లి, జూన్ 30 (తెలంగాణ వాణి)**

సులానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు ప్రధానోపాధ్యాయులుగా సేవలందించిన గుర్రం దేవదాస్ (జి.హెచ్.ఎం)మంగళవారం (30-06-2026) నాడు ఉద్యోగ విరమణ చేశారు.విద్యాశాఖలో ఏకంగా 37 సంవత్సరాల పాటు అలుపెరగని యోధునిలా నిరుపమాన సేవలు అందించి,అందులోనూ సులానగర్ పాఠశాలలోనే 14 సంవత్సరాల పాటు హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వహించిన ఆయన పదవీ విరమణ సన్మాన మహోత్సవం పాఠశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగింది. స్నేహశీలి, సహృదయులు, అపార విద్యానుభవ కర్త అయిన దేవదాస్ ని వీడ్కోలు పలికేందుకు విద్యాశాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ప్రారంభానికి ముందు ఇల్లెందు శాసనసభ్యులు(ఎమ్మెల్యే)కోరం కనకయ్య ప్రత్యేకంగా విచ్చేసి గుర్రం దేవదాస్ కి హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా రంగంలో దేవదాస్ అందించిన సేవలను కొనియాడి, ఆయన విశ్రాంత జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించి వెళ్లారు. అనంతరం సభాధ్యక్షులు లక్ష్మయ్య అధ్యక్షతన ప్రధాన సన్మాన సభ అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ సంఘాల నేతలు ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి భావోద్వేగ భరితంగా వీడ్కోలు పలికారు. ఈ మహోత్సవంలో సులానగర్ గ్రామ సర్పంచ్ లక్ష్మ నాయక్ , గెజిటెడ్



హెచ్‌ఎం జిల్లా ప్రెసిడెంట్ బాలాజీ, లక్ష్మీదేవి పల్లి ఎంఈఓ కృష్ణయ్య , టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ , యుటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు కిషోర్ సింగ్ పాల్గొని ప్రసంగించారు. అలాగే పిఆర్టియు జిల్లా అధ్యక్షులు నరసయ్య , టి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు , టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిలాల్ , పి ఆర్ టి యు అసోసియేట్ అధ్యక్షులు టి. రవీందర్ , వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు రాంచందర్ సింగ్ (ముత్యాలంపాడు), రవి (కుంటాల), మంగీలాల్ (టేకులపల్లి బొమ్మనపల్లి), తారా సింగ్ (బేతంపూడి), రిటైర్డ్ ఎంఈఓ స్వామి దాసు , పిల్లి శ్రీనివాస్ , ఉపసర్పంచ్ చెన్నై, గ్రామ ప్రముఖులు ఉండేటి బసవయ్య , సులానగర్ పాఠశాల కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి



**ఎల్లారెడ్డి, జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

వార్షిక తనిఖీల్లో భాగంగా మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, పరిశుభ్రత, రికార్డులు, సీసీటీఎన్ఎస్ నిర్వహణ, ఆయుధాల భద్రత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజీపీ మాట్లాడుతూ, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, ప్రతి కేసు వివరాలను సకాలంలో సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బీట్ పోలీసింగ్‌ను మరింత పటిష్టం చేయాలని సూచించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజారెడ్డి, ఎస్‌హెచ్ఓ రాజు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గురువుకు ఘన సన్మానం చేసిన శిష్యుడు

### ఎస్పీ కే. నరసింహ చేతుల మీదుగా దోటి రాములు అండాలకు వీడ్కోలు



**చౌటుప్పల్, జూన్ 30 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**

చౌటుప్పల్ మండలం జడ్పీహెచ్ఎస్ చిన్నకొండూరులో స్కూల్ అసిస్టెంట్ (భౌతికశాస్త్రం)గా సేవలందించిన దోటి రాములు అండాలు ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట ఎస్పీ కే. నరసింహ ఐపీఎస్ తన గురువును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు విద్య నేర్పిన గురువు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. దోటి రాములు అండాలు తమ సేవా కాలంలో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని ఆయనను సత్కరించారు.

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బీఎస్పీ మండల అధ్యక్షుడు పాయల మోహన్‌రావు



**చర్ల, జూన్ 30( తెలంగాణ వాణి):**

ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పాయల మోహన్‌రావు ఆరోపించారు. చర్లలో నిర్వహించిన బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. దీంతో పేదలు, బడుగు బలహీన వర్గాలు నిరాశకు గురయ్యాయని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగాలు, సంపద పంపిణీకి బీఎస్పీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెబ్బెనలో ప్రత్యేక ఓటరు సర్వేపై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా (ఎస్ఐఆర్) సర్వేను జాసింత్ జోయల్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ సూర్యప్రకాశ్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఎడవెల్లి, నావేగాం, గోలెట్ గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించి సర్వే నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లతో సమావేశమై ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపడం, ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానం, స్టాండర్డ్ ప్రక్రియ పై శిక్షణ ఇచ్చి పలు సూచనలు చేశారు. ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

## మద్రిపల్లి పాఠశాల పునః ప్రారంభం



**లక్షెట్టిపేట్ జూన్ 30 (తెలంగాణ వాణి).**

లక్షెట్టిపేట మండలంలోని ఇటిక్యాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని మద్రిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను మంగళవారం పునః ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో లక్షెట్టిపేట మండల విద్యాధికారి శ్రీమతి శైలజ, మరియు లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమతి శ్రీ దొంత అంజలి నరసయ్య , కౌన్సిలర్ సిద్దు ,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీ గాదె రామన్న, పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కాంప్లెక్స్ సి ఆర్ పి సురేష్ పాల్గొన్నారు.విద్యార్థులకు పాఠశాల అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో మండల విద్యాధికారి చొరవతో ,గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల తిరిగి ప్రారంభించామని పాఠశాలకు తన వంతు సహాయ సహకారశీ అందిస్తామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. విద్యార్థుల సంఖ్య ను పెంచి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి తెలిపారు.

## నిర్మల్ నుండి అరుణాచలం రామేశ్వరానికి ప్రత్యేక బస్సు




**నిర్మల్, జూన్ 30(తెలంగాణ వాణి ప్రతినిధి)**

ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ఆధ్యాత్మిక క్షేత్రాలయినా అరుణాచలం రామేశ్వరానికి ప్రత్యేక సూపర్ లగ్జరి బస్సు జులై 5 తేదీ న నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. ఈ బస్సు నిర్మల్ నుండి జులై 5 రోజు మధ్యాన్నం 1 గం!! లు బయలుదేరి 6 వ తేదీ ఉదయం కానిపాకం, అరుణాచలం వెళ్లి ఆ రోజు అరుణాచలంలో ఉంటుంది.తర్వాతి రోజు శ్రీరంగం, పలని, పాథాలషెంబు వెళ్లి మధురై లో రాత్రి అక్కడే ఉండి రామేశ్వరం లో ఒక రోజు ఉండి సముద్ర స్నానం,22 బావుల స్నానం ధనుష్ కోడి చూసుకొని కంచి కామాక్షి బంగారు బల్లి, వెండి బల్లి దర్శనం చేసుకొని శ్రీకాళహస్తి దర్శనం చేసుకొని ఏడు రోజులకు నిర్మల్ తిరిగి వస్తుంది. ఛార్జి ఒకరికి పోను రాను 8000/- రూ!! లు ఉంటుంది. ఆసక్తి కలవారు నిర్మల్ బస్టాండ్ లో గాని మీ ఫోన్ ద్వారా గాని టికెట్ బుక్ చేసుకోగలరు. మరిన్ని వివరాలకు 9959226003, 7382842582 లో సంప్రదించండి.

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: సీఎం రేవంత్ రెడ్డి





**నిర్మల్, జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. ఈ విడతతో కలిపి మొత్తం రూ.36 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అలాగే రూ.26,670 కోట్ల రుణమాఫీ, రూ.30 వేల కోట్ల ఉచిత విద్యుత్, రూ.3,500 కోట్ల రైతు బీమా కోసం ఖర్చు చేసినట్లు వెల్లడించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. నిర్మల్ జిల్లా చిట్యాల గ్రామ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఇతర అధికారులు, రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బొక్కలగుట్ట హత్య కేసులో నిందితుడు అరెస్టు

**రామకృష్ణాపూర్, జూన్ 30 (తెలంగాణ వాణి):**




మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. మృతుడు గజ్జి వెంకటేష్ అలియాస్ స్వామి (40) హత్యకు గురికాగా, మృతుడి భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు మందమర్రి సీఐ పర్శ రమేష్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు ఒడ్డేపల్లి రాజ్‌కుమార్ (28)ను అదుపులోకి తీసుకున్నారు. పాత కక్షలు, కుటుంబ విభేదాలే హత్యకు కారణమని విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. జూన్ 28న జరిగిన ఘర్షణలో నిందితుడు సిమెంట్ రాయితో దాడి చేయడంతో వెంకటేష్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు వెల్లడించారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# సర్జన్‌గా మారిన ఎమ్మెల్యే

**5 గంటల క్లిష్ట శస్త్రచికిత్సతో నిరుపేద యువకుడికి పునర్జన్మ!**

**భద్రాచలం, జూన్ 30 (తెలంగాణ వాణి)**





విద్యుత్ షాక్‌కు గురై శరీరంలో సుమారు 60 శాతం కాలిన గాయాలతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్న వెంకటాపురం మండలం సుదిబాక గ్రామానికి చెందిన 28 ఏళ్ల మడప భాస్కర్‌కు భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్య బృందం విజయవంతంగా అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి కొత్త జీవితం ప్రసాదించింది. హైదరాబాద్‌లోని పలు ఆసుపత్రుల్లో చికిత్స కోసం రూ.20 నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు చేసి, పొలాలు సైతం విక్రయించిన కుటుంబం చివరికి భద్రాచలం ఎమ్మెల్యే, జనరల్ సర్జన్ డాక్టర్ తెల్లం వెంకటరావును ఆశ్రయించింది.రోగి పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్సకు ఏర్పాట్లు చేశారు. జనరల్ సర్జన్ అందుబాటులో లేకపోవడంతో స్వయంగా నాలుగు నుంచి ఐదు గంటలపాటు క్లిష్టమైన శస్త్రచికిత్సలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బి. దేవరాజ్, డాక్టర్ తాటి మల్లేష్, డాక్టర్ నికిత, డాక్టర్ కౌండిన్య, అనస్థీషియా బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సమిష్టిగా కృషి చేశారు.

ప్రస్తుతం భాస్కర్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించడం అభినందనీయమని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. తమ కుమారుడికి పునర్జన్మ లభించిందని రోగి తల్లిదండ్రులు ఎమ్మెల్యే, వైద్య బృందానికి భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

**మందమర్రి, జూన్ 30 (తెలంగాణ వాణి విలేకరి)**



మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రాజలింగంకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంకె రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందించిన మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, 60 సంవత్సరాలు పూర్తయిన లేదా మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వతీకరించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు బీమా సౌకర్యం కల్పించి, పెండింగ్‌లో ఉన్న యూనిఫాంలు, చెప్పులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోలావాసు మున్సిపల్ సి ఐ టి యు నాయకులు చెన్న రాజం, చెన్న రాజ మొగి లి, చిప్పకూర్తి గట్టయ్య, మేడపట్ల నర్సయ్య,, అవునూరి లత, వెంక మ్మ,లింగంపల్లి రవి, పొన్న లక్ష్మణ్,సంగి రాజలింగు, అవునూరి మృగరాజు కార్మికులు పాల్గొన్నారు

## క్యాతనపల్లి సాధారణ సమావేశంలో రెండు అంశాలకు ఆమోదం




**రామకృష్ణాపూర్,జూన్ 30 (తెలంగాణ వాణి):**

క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి అధ్యక్షతన పురపాలక మండలి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు అంశాలతో కూడిన కార్యాచరణను పురపాలక సంఘ మేనేజర్ సభ్యులకు వివరించారు.అనంతరం ఆ అంశాలపై చర్చించిన సభ్యులు వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో పురపాలక కమిషనర్ మారుతి ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, మండలి సభ్యులు పాల్గొన్నారు.అదేవిధంగా మేనేజర్ స్వామి, ఆదాయ శాఖ అధికారి సతీష్, ఉప విద్యుత్ ఇంజనీర్ సాయి కిరణ్, సీనియర్ అకౌంటెంట్ వీరన్న, పట్టణ ప్రణాళిక విభాగ అధికారి సాయి నిఖిల్‌తో పాటు కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.ఈ సమావేశంలో ఆమోదించిన అంశాలపై తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పురపాలక అధికారులు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెల్లాపూర్‌కు ఘన విజయం

**IIIT బాసరకు 10 మంది విద్యార్థినుల ఎంపిక**

**తెల్లాపూర్ జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**




ఆర్సీ పురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాసూ), తెల్లాపూర్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి IIIT బాసర ప్రవేశాలకు ఏకంగా 10 మంది విద్యార్థినులు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.ఎంపికైన విద్యార్థినులు: జి. హర్షిణి, ఎం. ఇందు, కె. భార్గవి, ఐ. వైష్ణవి, డి. రష్మిత, డి. కల్పన, కె. తనుశ్రీ, వై. నిఖిత, సృజనశ్రీ, ఎం. భారతి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ భాస్కర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థినులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఈ విజయం మరోసారి నిరూపించింది. ఎంపికైన విద్యార్థినులకు స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు మరియు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డుపై గుంతలను సరి చేయించిన కౌన్సిలర్




**వనపర్తి : జూన్ 30, (తెలంగాణ వాణి ప్రతినిధి):**

రోడ్డుపై ఉన్న ఎత్తుపల్లాలను (గుంతలను) మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ ఏరువా అరుణ మెకానిక్ శీను స్వయంగా చొరవ తీసుకుని సరిచేయించడం అనేది స్థానిక ప్రజాప్రతినిధుల బాధ్యతా యుతమైన ప్రవర్తనకు, ప్రజల సమస్యల పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనం. ఇలాంటి చర్యల వల్ల ప్రజా రవాణా మెరుగు పడటమే కాకుండా ప్రమాదాల తీవ్రత కూడా తగ్గుతుంది. వనపర్తి జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్ రోడ్డు పైన గుంతలు మిట్టలు ఉన్నాయని తెలిసి జెసిబిని తెప్పించి రోడ్డు గుంతల మిట్టలను మొత్తం నీట్ గా చేపియడం జరిగింది.

## అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో డీటీవో సురేష్‌కుమార్‌కు సన్మానం

**వనపర్తి, జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీవో)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సురేష్‌కుమార్‌ను అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్తగొల్ల శంకర్, టీజేఎస్ నాయకుడు మహమ్మద్ షఫీ, ఐక్యవేదిక నాయకులు రాజనగరం రామస్వామి, జుబేర్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆటో, జీపు డ్రైవర్లు వంటి చిన్న కార్మికులను సానుకూల దృక్పథంతో చూడాలని, వారి సమస్యల పరిష్కారంలో అధికారులు సహకరించాలని కోరారు. అలాగే కిందిస్థాయి అధికారులు, ఏజెంట్లు కార్మికులను ఇబ్బందులకు గురిచేయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలల్లో ఆహార నాణ్యత, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**జూలూరుపాడు జూన్ 30 (తెలంగాణ వాణి)**



జూలూరుపాడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు కళాశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులను పరిశీలించారు. ఏడో, ఎనిమిదో తరగతి విద్యార్థినులతో మాట్లాడి వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు, వసతి, భోజనం తదితర అంశాలపై ఆరా తీశారు. పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఔటింగ్ రిజిస్టర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, బాలికలను తల్లిదండ్రులు లేదా అధికారికంగా అనుమతించిన సంరక్షకులతో మాత్రమే బయటకు పంపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం కిచెన్ షెడ్‌ను పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన సరుకులను పరిశీలించారు. అనంతరం కిచెన్ షెడ్‌ను పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన సరుకులను తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. ప్లాంట్ మరమ్మతులు ఆలస్యమవుతున్న కారణాలను అడిగి తెలుసుకుని, వెంటనే మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పాఠశాలలో నమోదైన విద్యార్థుల సంఖ్య, హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సందర్భంగా పప్పు పలుచగా ఉండటంతో పాటు నాణ్యత లోపించిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం పరిశుభ్రంగా, పోషక విలువలతో, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. తాను మళ్లీ ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఆహార నాణ్యతలో లోపాలు పునరావృతమైతే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని అన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తాగునీరు, పరిశుభ్రత, మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లపై ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెంపుతో పాటు వారి ఆరోగ్యం, సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలల్లో గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్ది విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు మరింత విశ్వాసం కలిగేలా విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, పోషకాహార నాణ్యతను మరింత మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు .ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి,ఎంఈఓ జుంకీలాల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 2.65 కోట్ల గంజాయి పట్టివేత.. కంటైనర్‌లో రహస్య గది బట్టబయలు



**బూర్గంపాడు జూన్ 30 (తెలంగాణ వాణి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఈగల్ ఫోర్స్ పోలీసులు భారీగా 525 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుంచి ఉత్తరప్రదేశ్‌కు ప్రత్యేకంగా నిర్మించిన రహస్య గది ఉన్న కంటైనర్‌లో తరలిస్తుండగా దాడి చేసి ఒక బాలుడితో పాటు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 525 కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, ఐదు సెల్‌ఫోన్లు, రూ.10,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2.65 కోట్లు ఉంటుందని అధికారులు వెల్లడించారు. కంటైనర్ లారీని బూర్గంపాడు పోలీసులు ఐటీసీ కర్మాగారం లారీ యార్డులో భద్రపరిచి, కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మేడారం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- పారిశుధ్యం,వన మహోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు,జూన్30(తెలంగాణ వాణి):**
మేడారం జాతర అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, పారిశుధ్య నిర్వహణ మరియు వన మహోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం మేడారం సమ్మక్కసారలమ్మ జాతర అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, వన మహోత్సవ కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మేడారం హరిత హోటల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మేడారం పరిసర ప్రాంతాల్లో వన మహోత్సవ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, కార్యనిర్వాహక అధికారులు పరస్పర సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అటవీ శాఖ నర్సరీల నుంచి మొక్కలను అందుబాటులోకి తీసుకువచ్చి నాటేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మేడారం పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభం

### జూలై 27 వరకు దరఖాస్తులకు అవకాశం

**కోదాడ, జూన్ 30 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో):**


తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సులకు 2026 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, చదువు మధ్యలో నిలిపివేసిన వారు, 14 సంవత్సరాలు నిండిన వారు ఎలాంటి విద్యార్హతలు లేకున్నా 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ కోర్సులు తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అడ్మిషన్లకు జూలై 27 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అడ్మిషన్లకు సంబంధించి లక్ష్య డిస్టెన్స్ అకాడమీ, బ్రిలియంట్ స్కూల్ పక్కన, నయానగర్, కోదాడలో సంప్రదించాలని, వివరాల కోసం 9542107771, 7981528312 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్ సత్యరాజ్ చంద్రకు ఘన సన్మానం



**మంచిర్యాల,జూన్ 30 (తెలంగాణ వాణి):**
ఇరిగేషన్ శాఖలో సుదీర్ఘకాలంగా ప్రజాసేవ అందించి విశిష్ట సేవలు అందించిన చీఫ్ ఇంజనీర్ సత్యరాజ్ చంద్ర పదవీ విరమణ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.దాపు 38 సంవత్సరాలపాటు ఇరిగేషన్ శాఖలో వివిధ హోదాల్లో సేవలందించిన సత్యరాజ్ చంద్ర శాఖ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించారని నాయకులు కొనియాడారు. ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిబద్ధత, సేవా దృక్పథంతో పనిచేసి సహచరులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు అవకాశాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అనంతరం సత్యరాజ్ చంద్రను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్‌తో పాటు టీఎన్జీవో నాయకులు, సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడంలో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకం:

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జూన్ : 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడంలో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా ఇంటర్మీడియేట్ కార్యాలయంలో మ్యాథ్స్ లెక్చరర్ల కు నిర్వహించిన ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన బాధ్యత అధ్యాపకులపైనే ఉందన్నారు. కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. ఇందుకోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా నెల రోజుల శిక్షణా తరగతులను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకునే నూతన బోధనా పద్ధతులను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి జాదవ్ గణేష్ కుమార్, అసోసెట్ ప్రొఫెసర్ టి అరుణ్ కుమార్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఇతర జూనియర్ లెక్చరర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో కనీస వసతులను కల్పించాలి

**హన్మకొండ డిఈఓ ఆఫీస్ ముందు పిడిఎస్యు ధర్నా**




హనుమకొండ, కాకతీయ యూనివర్సిటీ (తెలంగాణ వాణి) పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల సమస్యలపై డీఈఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం ధర్నా తరువాత డిఈఓ గారికి వినతి పత్రం మరియు సర్వే పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ మాట్లాడుతూ త్రాగునీరు లేదని గ్రౌండ్ లేదని, గ్రంధాలయాలు లేవని కంప్యూటర్ ల్యాబ్లు లెవ్వని తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో గీసుకొండ, సంగెం, ఆత్మకూరు,దామెర, దుగ్గొండి, నర్సంపేట, వరంగల్ ఖిల్లా, వరంగల్,హనుమకొండ హసన్ పర్తి,కాజీపేట మండలాల్లో పిడిఎస్యు సర్వే నిర్వహించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంతవరకు ఏ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే కానీ మంత్రి గాని ఒక్క స్కూలు కూడా విసిట్ చేయలేదని కొన్ని పాఠశాలలో కొన్ని రకమైన సమస్యలు ఉంటే మరికొన్ని పాఠశాలలో మరొక రకమైన సమస్యలు ఉన్నాయని అనేక పాఠశాలలో లలో 1వ తరగతి నుండి 5వ తరగతి గదికి ఒక టీచర్ లేరని ఒకరిద్దరు మాత్రమే ఉన్నారని,6 నుండి 10 తరగతి వరకు సబ్జెక్ట్ ఒక టీచర్ లేరని, 1వ నుండి 5వ తరగతి విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెడుతున్నారని, పాఠశాలలు ఉన్నాయని, మూత్రశాలలు లేని పాఠశాలలు ఉన్నాయని ఉన్న పాఠశాలలో సరిపడా మూత్రశాల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ 27 వేల పాఠశాలలను నాలుగు వేలకే కొద్దిపేస్తాం అనడం సిగ్గుచేటు బడిబాట కార్యక్రమం చేపడుతూ కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ విద్యపై పేద విద్యార్థులపై సవితి ప్రేమ చూపెడుతుందని మండిపడ్డారు పాఠశాల చుట్టుపక్కల మద్యం షాపులు వెలిశాయని పరహారి గోడ వంట శాలలు లేవని అన్నారు,పాఠశాల గ్రౌండ్ లోనే ఊరు గొడవల పంచాయతీలు జరుగుతున్నాయని ప్రభుత్వ పాఠశాలలపై ఏమాత్రం సిద్ధ శుద్ధి ఉన్న తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి నందిని సభ్యులు వంగెటిమోహన్, ఫర్హాన్, నాయకులు మహేంద్ర,రమణ యూనివర్సిటీ నాయకులు రాజేష్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీతగొంది రైతు వేదికలో వైభవంగా రైతు భరోసాసదస్సు

**ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, జూన్ : 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గుడిహత్నూర్ మండలంలోని సీతగొంది గ్రామం రైతు వేదికలో 'రైతు భరోసా సదస్సు' పథకం మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పథకం ప్రారంభోత్సవాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. గత పాలనలో రైతులు ఎదుర్కొన్న కష్టాలను దూరం చేస్తూ, సాగును పండుగలా మార్చడానికే ఈ 'రైతు భరోసా' పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేద రైతుకూ, కౌలు రైతుకూ ఎక్కడా ఎలాంటి వివక్ష లేకుండా, దళారీల ప్రమేయం లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకే పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా, రైతులకు రుణవిముక్తి కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు. కేవలం పెట్టుబడి సాయం అందించడమే కాకుండా, సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేలా అధికార యంత్రాంగాన్ని అలర్ట్ చేశామని చెప్పారు. రైతులు అధైర్యపడొద్దని, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు వెన్నుదన్నుగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ వినూత్న పథకాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. సాగు పెట్టుబడి కోసం అన్నదాతలు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతోనే, సరైన సమయానికి ఈ ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. సీతగొంది గ్రామ రైతు వేదికలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. పారదర్శకంగా లబ్ధి చేకూర్చేలా, అర్హులైన ప్రతి రైతుకూ 'రైతు భరోసా' పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఈ పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంప్రదాయ పద్ధతుల్లోనే కాకుండా ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేసి లాభాలు గడించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకంపై హర్షం వ్యక్తం చేశారు అనంతరం రైతులకు పత్తి విత్తనాల బ్యాగ్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తహసీల్దార్ కవిత రెడ్డి, సర్పంచ్ అనసూయ, మండల వ్యవసాయ, ఉద్యానవన, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## పరస్వాడ(కె) గ్రామానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**గ్రామంలో తాగునీటికి శాశ్వత పరిష్కారం**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, జూన్ : 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



గాదిగూడ మండలం పరస్వాడ(కె) గ్రామంలో తాగునీటి సమస్యను గుర్తించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసి గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. మొదటగా గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఆదివాసీ సంప్రదాయాల నడుమ డప్పు వాయిద్యాలతో జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. గతంలో తీవ్రమైన క్లోరినేషన్ సమస్య కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న తమ గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు జిల్లా పోలీస్ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల సమక్షంలో వేద మంత్రోచ్చారణల నడుమ ఆరో ప్లాంట్ ను గ్రామ పెద్దల తో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదుపరి మహిళలు నీటిని తీసుకొని మొదటగా గ్రామంలో ఉన్న శివాలయంలో అభిషేకం నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఆర్వో ప్లాంట్‌ను బాధ్యతాయుతంగా నిర్వహించుకోవాలని, ప్రతి కుటుంబం శుద్ధి చేసిన తాగునీటినే వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామ ప్రజలు, యువత గంజాయి, గుడుంబా, ఇతర మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, గంజాయి సాగు, రవాణా, విక్రయం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. గంజాయి సాగు చేసిన వారి పేర్లను ప్రభుత్వానికి నివేదించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిలిపివేయాలని సిఫార్సు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. యువత చదువుపై పూర్తి దృష్టి సారించి ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ రంగాల్లో రాణించి కుటుంబంతో పాటు గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యాభ్యాసం వైపు ప్రోత్సహించాలని కోరారు. రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. మూఢనమ్మకాలు, బాబాలు, ఫకీర్ల మాయమాటలను నమ్మకుండా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వ లేదా ప్రైవేట్ అర్హత కలిగిన వైద్యులను మాత్రమే సంప్రదించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనవసరంగా టాబ్లెట్లను మందులను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున వాటి వాడకాన్ని నియంత్రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే , నార్నూర్ సీఐ బి. అంజమ్మ, గాదిగూడ ఎస్ఐ రమ్య, గ్రామ సర్పంచ్ మర్సకోల లక్ష్మణ్, సార్ మేడి దౌలత్ రావు, గ్రామ పెద్ద సిడం మారు, గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సంఘాల ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, జూన్ : 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



దళిత సామాజిక వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ సంఘాల ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత నెల 15 న నిర్వహించిన సమావేశంలో ప్రతినిధులు ప్రస్తావించిన వివిధ సమస్యలు, అభ్యర్థనలపై శాఖల వారిగా సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే సమస్యల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని స్పష్టం చేశారు. అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, లేబర్ కార్డ్స్ అందజేత వంటి అంశాలపై అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలనీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు అందించిన ఆర్థిక సహాయం వివరాలను, ప్రభుత్వ ఎస్సీ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరేలా తీసుకున్న చర్యలను నిశితంగా పరిశీలించాలన్నారు. రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం, విద్య, వైద్యం తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయి సమస్యలను నిశితంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్. డా. జైసింగ్,డీఆర్ఓ స్రవంతి, జెడ్పీ సీఈఓ రవి, డీఆర్డీఓ రవీందర్, , జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బీ. సునీత కుమారి, ఈడి మనోహర్, ఏ. ఓ. ఎస్తేర్ వర్ణ, ఇతర శాఖల అధికారులు, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ఆహార పదార్థాల తయారీదారులపై కఠినంగా వ్యవహరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్, జూన్ 30(తెలంగాణ వాణి ప్రతినిధి)**




జిల్లాలోని ఆహార పదార్థాలు దుకాణదారులంతా ఖచ్చితంగా నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆహార భద్రతపై కలెక్టర్ సమావేశం నిర్వహించార ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రెస్టారెంట్లు, హోటళు , టిఫిన్ సెంటర్లు, మిఠాయి దుకాణాలు, దాబాలు, ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల నిర్వాహకులు ఆహార భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించడం ప్రతి వ్యాపారి బాధ్యత అని అన్నారు. వంటల తయారీలో ఉపయోగించే నూనెలు, మసాలా దినుసులు, పాలు, పెరుగు తదితర ముడి పదార్థాలు నాణ్యమైనవే వినియోగించాలని అన్నారు. ఆహార భద్రత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, దుకాణాల లైసెన్సులు సరి చూడాలని పేర్కొన్నారు. ముడి పదార్థాల గడువు తేదీలను, లేబుళ్లను ఎప్పటికప్పుడు చూడాలన్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను వినియోగించినా, ఫుడ్ కలర్లను వాడినా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం వంటి ఆహార పదార్థాలు తాజావే వాడుతున్నారో లేదో చూడాలని చెప్పారు. అపరిశుభ్రమైన, గడువు ముగిసిన లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించినా, దుకాణాల్లో నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు అమలవుతున్నాయో లేదో నిత్యం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం, ఇటీవలి ఫుడ్ సేఫ్టీ అంశం మీద శిక్షణ పొందిన పలువురు అంగన్వాడి టీచర్లకు కలెక్టర్, అధికారులు సర్టిఫికెట్లను అందించారు. ఈ సమావేశంలో జిల్లా ఆహార భద్రత అధికారి సునీత, వైద్యారోగ్య అధికారి రాజేందర్, డిడబ్ల్యూవో వినూత్న, డిపివో శ్రీనివాస్, డిఈఓ భోజన్న, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేయండి



**మందమర్రి జూన్ 30 (తెలంగాణ వాణి విలేకరి)**
సింగరేణి మనుగడకోసం టి బి జి కె ఎస్ ఆధ్వర్యం లో జులై 01 స్థానిక ఎం ఎం ఆర్ గార్డెన్ లో నిర్వ హించే సింగరేణి పరిరక్షణ సదస్సులో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని టి బి జి కె ఎస్ అధ్యక్షులు మిర్యాలరాజిరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం ప్రెస్ క్లబ్ సమావేశం లో ఆయన మాట్లాడుతూ కె సి ఆర్ ప్రభుత్వ హాయం లో కాసిపేట 2 అండర్ గ్రౌండ్ గని ఏర్పడిందని, కేకే ఓసి గని ఎక్స్ టెన్షన్ చేసి అనేక యువ కార్మి కులకు ఉద్యోగ అవ కాశం కల్పించిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందని అన్నారు. సత్తుపల్లి 3,కోయగూడ 3 గనులకు పర్యావరణ అనుమతులు లేక నిలిచి పోయినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం దాని అను మతులు తేవడం లో విఫ లం చెందిందని అన్నారు. కాంగ్రెస్ అంటే అవినీతి అక్రమాలకు నిలయమని, రెండేళ్ల పాలనలో కాంట్రా క్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ సింగరేణి ని దివాల తీసేందుకు, ప్రయి వేటి కరణ చేసేందుకు కుట్రలు పన్నుతూ సింగరేణి సంస్థను నష్టాల ఊబిలోకి నెడుతున్నారని ఆరోపించారు. సింగరేణి నేడు వసతుల లేమితో కనీసం కార్మికులకు తాగు నీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని అన్నా రు. తెలంగాణ కు తల మానిక మైన సింగరేణి ని రక్షించు కోవాల్సిన భాధ్య త కార్మికులపై ఉందని బుధవారం జరుగబోయే పరిరక్షణ సదస్సుకు ముఖ్య అతిధిలుగా మాజీ మంత్రి హరీష్ రావు, సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమ న్, దివాకర్ రావు దుర్గం చిన్నయ్య తదితరులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లోమేడిపల్లి సంపత్, ఓ. రాజశేఖర్, దాసరి శ్రీనివాస్, బండారి సూరి బాబు, బోరిగం వెంకటేష్, భూపెల్లి కనకయ్య,బర్ల సధానందం పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండల టీయూడబ్ల్యూజెహెచ్ 143 యూనియన్ (ప్రెస్ క్లబ్ ) ఎన్నికలు ఏకగ్రీవం



మెట్ పల్లి, జూన్ 30: మల్లాపూర్ మండల టీయూడబ్ల్యూజెహెచ్ 143 యూనియన్ (ప్రెస్ క్లబ్ ) ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. మంగళవారం మండల కేంద్రమైన మల్లాపూర్ వెంకటేశ్వర దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో టీయూడ బ్ల్యూజెహెచ్ 143 యూనియ న్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్,జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు శికారి రామకృష్ణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అంజు గౌడ్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా సుతారి కృష్ణమాచారి,అధ్యక్షులుగా రుద్ర రాంప్రసాద్,ఉపాధ్యక్షు లుగా ఉడుగుల గంగాధర్, ప్రధాన కార్య దర్శిగా నూనె ఆంజనేయులు,కార్యదర్శి గా మోర సతీష్,కోశాధికారి గా ఆదరి రాజేందర్ ల ఎన్నుకు న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రింట్ మీడియా ఉపా ధ్యక్షులు కనుక సంజీవ్,జిల్లా కార్యదర్శి తోకల పవన్, ఎలక్ట్రానిక్ మీడియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంబి మహేష్,తాజా మాజీ అధ్యక్షులు ముత్యాల రమేష్, సభ్యులు ఆకుతోట నర్సయ్య,జరుపుల రమేష్, వంగ శేఖర్,దొంతి సుధాకర్, ఎగ్యారపు శ్రీనివాస్,బండారి వెంకటేష్,ముదంపల్లి మహేష్ పాల్గొన్నారు.

## అమెరికా 'ఆటా 'సదస్సుకు జీవి శ్యాంప్రసాద్ లాల్, పొన్నం రవిచంద్రలకు ఆహ్వానం





**కరీంనగర్, జూన్ 30 (తెలంగాణ వాణి)**
అమెరికాలో జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు జరిగే అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) యువజన సదస్సుకు కరీంనగర్ జిల్లాకు చెందిన ఐఏఎస్ అధికారి జీవి శ్యాం ప్రసాద్ లాల్,కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర కు ఆహ్వానం అందింది.అమెరికాలోని మేరీ ల్యాండ్ లో జులై 31 నుంచి ఆగస్టు 2 వరకు 19 వ'ఆట' ద్వైవార్శిక సదస్సు,మరియు యువజన సమ్మేళనంలో అతిథులుగా పాల్గొనడానికి ఆటా అధ్యక్షుడు జయంత్ చెల్లా ఇరువురిని ఆహ్వానిం చారు.ఈ సదస్సులో సాంస్కృ తిక యువజన కుటుంబ వృత్తి పరస్పర అంశాలపై మూడు రోజులు అమెరికా లోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న ప్రతినిధులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరవుతు న్న ప్రముఖుల మధ్య చర్చ ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయని ఆయన ఆహ్వా నంలో పేర్కొన్నారు .జీవి శ్యాంప్రసాద్ లాల్ కు పొన్నం రవిచంద్ర కు అమెరికా ఆట ఆహ్వానం రావడం పట్ల కరీంనగర్ ఫిలిం సొసైటీ సభ్యులు ఎస్వీఎఫ్ ట్రస్ట్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

: జిల్లా కలెక్టర్ డా.సత్య శారద మంగళవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ధర్మరాజ్, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూర్య, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యాలను అధిగమించాలి

**నిర్మాణాల వేగం పెంపునకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం**

**తిమ్మాపూర్, జూన్ 30 (తెలంగాణ వాణి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు వీలుగా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ,గృహనిర్మాణ సంస్థ అధికారులతో నిర్వహించిన నియోజక వర్గస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులు,ఇళ్ల మంజూరైనప్పటికీ నిర్మాణాలు చేపట్టని వారి వివరాలు,అందుకు గల కారణాలు వంటి తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని,ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా వాటిని అధిగమించేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఇసుక, సిమెంట్,ఇతర నిర్మాణ సామగ్రి కొరత లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లించి,నిర్మాణం ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకోవాలి"అని స్పష్టం చేశారు.కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు సమన్వయంతో పని చేసి,లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే గ్రౌండింగి చేయాలని ఆయన కోరారు. వివిధ స్థాయిలలో ఉన్న ఇళ్లను తదుపరి దశకు తీసుకెళ్లాలేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు సాంకేతిక సూచనలు అందించడంతో పాటు నిర్మాణ సామగ్రి లభ్యత,నిధుల విడుదల, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు



పర్యవేక్షణ కొనసాగించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో నిర్మాణాల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వీవీ వరలక్ష్మి (మానకొండూర్), పి.అనిత (శంకరపట్నం), ఎన్.ఆర్. మల్హోత్ర(తిమ్మాపూర్),ఏ.శ్రీనివాస్ రెడ్డి (గన్నేరువరం),కె.ప్రవీణ్ (బెజ్జంకి), వై.శశికళ(ఇల్లంతకుంట),హౌసింగ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు పి.శ్రీలత, ముజాఫరుద్దీన్,అధికారులు టీఆర్ ప్రవీణ్ కుమార్, ఎస్.వెంకటరమణ, ఏ.కృష్ణప్రసాద్,ఆర్ అజయ్ కుమార్,ఊర్మిళ,ఖాజా ముజహీర్ అలీ, ఏ.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అప్లికేషన్ చార్జ్ రూ.80లు వసూలు మాత్రం రూ.100లు

**ముక్కు పిండి అదనపు వసూలు చేస్తున్న వైనం.**

**రశీదు అడిగితే కాగిత రహిత సమాజం**

**శంకరపట్నం జూన్ 30 (తెలంగాణ వాణి)**
మండల కేంద్రం మీసేవ కేంద్రంలో అక్రమ వసూళ్లు అడ్డగోలుగా సాగుతున్నాయి.రసీదు అడిగితే ఇటీవల మీసేవ గైడ్ లైన్స్ ప్రకారంగా 'కాగిత రహిత సమాజం' క్రింద రశీదులు ఇవ్వబడవు,చీటీ మీద ఆన్లైన్ నంబర్ మాత్రమే రాసిస్తాము.మీ మొబైల్ కి మీరు చెల్లించిన రూ.80 ల ఆన్లైన్ ట్రాన్సాక్షన్ మెసేజ్ వస్తుంది అని చెబుతున్నారు. మెసేజ్ చూశాక రూ.80లు కానీ వసూలు రూ.100 లు. అదనపు రూ.20 ల మాట ఏమిటని అడిగితే పేపర్ స్కానింగ్ చార్జీలట.మీసేవ ఉన్నతాధికారులే తీసుకోవా లని చెప్పారట.గతంలో ఎప్పుడూ స్కానింగ్ చార్జీలను పేర్కొనలేదు.అవి అప్లికేషన్ చార్జీలోనే ఉండేవి ఇప్పుడు కొత్తగా ఇదో పేరుతో నిర్వాహ కులు అదనపు దోపిడీకి పాల్పడుతున్నారని,అప్లికే షన్ చార్జీలలో పేపర్ స్కానిం గ్ కలుపుకొని ఉండదా? అన్నది వినియోగదారుల ప్రశ్న. మీసేవ నిర్వాహకులలో కొందరైతే అధికారులతో సన్నిహితంగా వెళుతూ, మచ్చిక చేసుకుంటూ అధిక సంపాదనకు తెర లేపారని కొన్నాళ్ల నుండి టాక్. అధికారులు ఎవరొచ్చినా వారికి దాసోహమే.అంతా నిర్వాహకుల సాగుదల దరఖాస్తుదారుడు తాను అప్లికేషన్ బయట కొనుక్కొని, కావలసిన డాక్యుమెంట్లను జిరాక్స్ తీసుకొని పోయిన ప్పటికీ అసలు చార్జీ కన్నా కొసరు వడ్డించి రూ.100లు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని వినియోగదారు లు తమగోడుని వెళ్లబోశారు. ఇదే విషయమై కొందరు మీసేవ ఆపరేటర్లను సంప్రదిస్తే పరిహాసంగా అప్లికేషన్ చార్జ్, డాక్యుమెంట్ జిరాక్స్ ఇలా కలుపుకొని రూ.100 అని చెబుతూనే అవి లేకపోయినా రూ.100లే ఛార్జ్ అని సమా ధానం.ఈ అదనపు వసూళ్ల ను టేక్ ఇట్ ఈజీగా రూ. 20లే గా అని తీసేస్తున్నారు. ఏమైనా రూ.100,రూ.200 లు తీసుకుంటున్నామా? అని ఎగతాళి సమాధానం.అయి తే తాము ఇలాంటి రూ.20 ఒక్కరి దగ్గరే తీసుకుంటున్నా మని అనుకుంటూ ఒక రోజులో తాము చేసే అప్లికేషన్లు కనీసం ఓ 20 చేసినా తమకి అదనపు సంపాదన అప్పనంగా రూ. 400 మిగులుతున్నాయని విషయం మరుస్తున్నారేమో. ఇంకా ఎక్కువ ప్రశ్నిస్తే, వివరణను కోరుతుంటే నీవేం చేసుకుంటావో చేసుకో పో అని సవాల్ విసురుతున్నా రని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.ఆ రూ.20లు ఒక్కొక్కరికి ఎంత భారమో భరించే వాడికే తెలుస్తుంది.ఈ అధిక వసూళ్ల వెనక అధికారుల ఉదాసీనత పై మర్మం ఏమిటో తెలియ దు.అదనపు దోపిడీలో అధికారులకు ఎంత ?నిర్వాహకులకెంత? తమదైన శైలిలో జీవితాన్ని గడపాలన్న అత్యాశతో వినియోగదారుల నెత్తిపై పెను భారం మోపుతున్నారు.తమ జీవితాలను ఆనందంగా గడుపుతూ అందమైన లోకాలలో విహరిస్తూ,అందలాల అధిరోహణకు,ఆస్తుల సముపార్జనకు సాధారణ, మధ్యతరగతి కుటుంబీకులను బలి తీసుకుంటున్నారని.వీరి ఆగడాలకు అంతముండదా? అధికారులు అడ్డుకట్ట వేయలేరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బయట అప్లికేషన్ కొనుక్కొని, డాక్యుమెంట్లను జిరాక్స్ తీయించుకొని వెళితే వారి సెంటర్లో అప్లికేషన్ చేయడం లేదని కొందరి ఆరోపణ. వీరి అక్రమాలకు ఒకరినొకరు తోడుగా ఉండాలి మనమంతా ఐక్యం కావాలని అసోసియేషన్ ఏర్పాటు కూడా చేసుకున్నారు.నోరు కుట్టుకొని,కడుపు కట్టుకొని ఎండా,వాన,చలి అని చూడక బ్రతుకుదెరువు కోసం... కూలి, కైకిలి, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ చాలీచాలని ఆర్థిక సంపాదనతో నాన తంటాలు పడి పోగు చేసుకుంటూ వారి పిల్లల చదువుల కోసం, ఇతరత్రా అవసరాల కోసం అవసరమయ్యే సర్టిఫికెట్లకు అప్లికేషన్ కు పోయిన వారి దగ్గర దోచుకోవడం ఎంత అన్యాయమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా మీసేవ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల రాష్ట్ర ఉన్నతాదికారులకు ఫిర్యాదు చేస్తామని, ఆధారాలతో వినియోగదారుల కోర్టును ఆశ్రయిస్తామని వినియోగదారులు హెచ్చరించారు.

# సుదీర్ఘ సేవలకు ముగింపు

**హిందీ పండిత్ తీగల సత్యనారాయణకు ఘన వీడ్కోలు**

**వేములవాడ, జూన్ 30 (తెలంగాణ వాణి)**
వేముల వాడ మున్సిపల్ పరిధిలోని శాస్త్రాజ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిత్‌గా సేవలందించిన తీగల సత్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో మంగళ వారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థు లు,చిన్ననాటి మిత్రులు మాట్లాడుతూ,తీగల సత్య నారాయణ తన సుదీర్ఘ సేవా కాలంలో క్రమశిక్షణ,నిజా యితీ,అంకితభావంతో విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారని కొనియా డారు.విద్యార్థుల్లో విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ పెంపొందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మర ణీయమని అన్నారు. అనంతరం ఆయనను శాలు వాతో సత్కరించి,పుష్పగు చ్ఛం,జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్థులు ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో



పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, సహచర ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి, ఎలా శ్రీనివాస్,మైలారం శ్రీనివాస్,బాల్య మిత్రులు ఎల్లాల ఆనంద రెడ్డి,తాహేర్ పాషా,మోటూరీ మల్లేశం, దుర్గం పరశురాం,కొలిపాక శ్రీనివాస్,లాయక్ పాషా, విద్యార్థులు,పూర్వ విద్యార్థు లు,తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

## అర్హులైన ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఉపయోగించుకోవాలి : ఎమ్మెల్యే

రాంనగర్ : ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమైన పథకం అని, అర్హులైన ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఉపయోగించుకోవాలని ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లక్షా 70 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యం, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులు భరించలేని అర్హులైన ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.అవసరమైన పత్రాలతో ప్రజలు ముషీరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదిస్తే, దరఖాస్తులను త్వరితగతిన సంబంధిత అధికారులకు పంపించి సహాయం అందేలా కృషి చేస్తామని



అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ముఠా జైసింహా, డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, వై. శ్రీనివాస్, శంకర్ ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు సాయి కృష్ణ, బింగి నవీన్, మహమ్మద్ అలీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వెంకటేశ్ అలా.. కల్యాణ్‌రామ్ ఇలా..

అగ్ర హీరోలు వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో అనిల్ రావిపూడి నిర్మిస్తున్న మల్టీస్టారర్ మూవీ ఈ నెల 22న లాంఛనంగా మొదలైన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ని అనిల్ రావిపూడి స్టార్ట్ చేయనున్నారు. దీనికోసం ఇప్పటికే హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో భారీ సెట్‌ను కూడా నిర్మిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ లాంగ్ షెడ్యూల్‌లో వెంకటేష్, కల్యాణ్‌రామ్‌లపై కామెడీ సీన్స్‌తో పాటు ఓ పాటను కూడా షూట్ చేస్తారట. అంతేకాక, ప్రధాన తారాగణమంతా పాల్గొనగా కథలోని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లోనే చిత్రీకరిస్తారని వినికిడి.

ఈ సినిమాలో వెంకటేష్ అల్ట్రాస్టైలిష్ లుక్‌లో కనిపిస్తారట. ఆ లుక్‌కి పూర్తి భిన్నంగా కల్యాణ్‌రామ్ లుక్ ఉంటుందని సమాచారం. కుటుంబ భావోద్వేగాలు, కామెడీ ఎలిమెంట్స్ మేళవింపుగా ఈ సినిమా ఉంటుందని తెలుస్తున్నది. నవంబర్‌లోపు షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తి చేసి సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేయాలని అనిల్ రావిపూడి భావిస్తున్నారు. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'జనవరి 13న విడుదల'అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాహు గారపాటి నిర్మాత.



## అదిరిపోయే రేంజ్‌లో ఆరంభం



దేశవ్యాప్తంగా రూపొందుతున్న ప్రతిష్టాత్మక పానిండియా చిత్రాల్లో ఎన్టీఆర్ 'డ్రాగన్' ఒకటి. 'కేజీఎఫ్' ఫేం ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇండియా లెవల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ 50శాతం పూర్తయింది. ప్రస్తుతం ఎన్టీఆర్ ఎంట్రీ సీక్వెన్స్ కోసం భారీ సెట్ల నిర్మాణం జరుగుతున్నదని సమాచారం. ఈ సీక్వెన్స్‌లో తారక్ గెటప్ కొత్తగా ఉంటుందట. ఎన్టీఆర్ అభిమానులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఈ లుక్‌ని ప్రశాంత్‌నీల్ డిజైన్ చేశారట. ఈ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్‌తో పాటు నలభైమంది ఫైటర్స్ కూడా భాగం కానున్నారట. ఈ సీక్వెన్స్‌తో షెడ్యూల్ పూర్తవుతుందని, ఓ పాట షూట్‌తో నెక్ట్స్ షెడ్యూల్ మొదలవుతుందని ఇన్‌సైడ్ టాక్. సాధారణంగా ప్రశాంత్‌నీల్ సినిమా ఫ్రేమ్స్ అన్నీ బ్లాక్ అండ్ గ్రే షేడ్స్‌లో ఉంటాయి. కానీ ఈ సినిమాను మాత్రం ఆయన కలర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తున్నారట. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్న విషయం తెలిసిందే. రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

# దేశభక్తి నేపథ్యంలో



కొనంకి కార్తీక్ హీరోగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'సోల్జర్'. '24ఐ7 ఆన్ డ్యూటీ' అనేది ఉపశీర్షిక. శ్రద్ధ ఖత్రి దర్శకత్వంలో కేవీ నాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నది. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. శక్తివంతమైన సైనికుడిగా కనిపిస్తున్న కొనంకి కార్తీక్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పోస్టర్‌లో కనిపిస్తున్న యుద్ధవాతావరణం, పోరాట ఛాయలు, రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకం సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. దేశ భద్రతకోసం అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైనికులకు ఈ చిత్రం నివాళిగా నిలుస్తుందని, ఆద్యంతం దేశభక్తి నేపథ్యంలోనే ఈ సినిమా సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. ప్రియాంక వర్మ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సందీప్ బద్దుల, నిర్మాణం: కొనంకి ఎంటర్‌టైన్మెంట్స్.

## హృద్యమైన ప్రేమకథ



'కోర్ట్' ఫేమ్ శ్రీదేవి, ఏగన్, ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం 'హైకూ'. యువరాజ్ చిన్నసామి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తిచేసుకుంది. కాలేజీ నేపథ్యంలో హృదయాన్ని కదిలించే భావోద్వేగాలతో సాగే చిత్రమిదని, యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులకు కూడా నచ్చుతుందని దర్శకుడు తెలిపారు. నేటి యువత మనోభావాలకు అద్దంపట్టే చిత్రమిదని, కథలోని కొత్తదనం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందని నిర్మాతలు డి.అరుళానందు, మాథేవో అరుళానందు తెలిపారు. అదిర్బి అరుణ్, మైమ్ గోపి, ఇందుమతి, జెన్సన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ప్రియేష్ గురుస్వామి, సంగీతం: సిద్ధుకుమార్, దర్శకత్వం: యువరాజ్ చిన్నసామి.

## 'స్టూడెంట్' మూవీ టీజర్ చూశారా?



దివంగత శ్రీహరి కొడుకు మేఘాంశ్ హీరోగా చేస్తున్న సినిమా 'స్టూడెంట్'. విజేత పరీక్ హీరోయిన్. బెల్లం సిద్ధారెడ్డి నిర్మిస్తున్నారు. బాలు తత్వమసి దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. దీనిబట్టి చూస్తే.. ఓ స్టూడెంట్ అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చి ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడనేది స్టోరీలా అనిపిస్తుంది. సరదాగా కాలేజ్ లైఫ్ ఎంజాయ్ చేసే స్టూడెంట్ భాను (మేఘాంశ్ శ్రీహరి).. ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ తరపున పాలిటిక్స్‌లోకి రావడం, అందులో ఉండే ప్రమాదాలను, ఎత్తులు పై ఎత్తులను త్వరగా అర్థం చేసుకోవడం లాంటివి చూపించారు. స్టూడెంట్, రాజకీయాల్లోకి వస్తే ఈ పొలిటికల్ ఆటను ఎలా మార్చేయగలడు అనేది సినిమాలో చూపించబోతున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com